తెలంగాణ
# వెన్నెల వాక్కు
జాతీయ దినపత్రిక
TELANGANAVENNELA WAKKU
TGTEL/25/A0871

తెలంగాణ వెన్నెల వాక్కు **విలేకరులు కావలెను**
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ శరవేగంగా రాజకీయ పరిస్థితులపై వాస్తవ కథనాలు అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన తెలంగాణ వెన్నెల వాక్కు లో రాష్ట్ర వ్యాప్తంగా స్టాఫర్లు, ఆర్సీ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు కావలెను. అనుభవజ్ఞులకు ప్రాధాన్యం.. కొత్త వారికి ప్రోత్సాహం
మీరు పని చేయాలనుకుంటున్న కేంద్రాల్లో ఖాళీల వివరాల కోసం
7386173123 నంబర్‌ను సంప్రదించండి..
డి. యోగేష్ కుమార్, సీఈవో

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక :12 27-07- 2026 సోమవారం పేజీలు: 4 వెల:03/-




**యువతకు రాజకీయాల్లో మరిన్ని అవకాశాలే లక్ష్యం.. ఆగస్టు తొలి వారంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు.. కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం**

**హైదరాబాద్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):**
దేశ రాజకీయాల్లో యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి అమల్లో ఉన్న 25 సంవత్సరాల కనీస వయోపరిమితిని 21 సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ శాసనసభలో ప్రత్యేక తీర్మానం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆగస్టు తొలి వారంలో శాసనసభ, శాసన మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు.

యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదుగుతోందని, రాజకీయాల్లో కూడా వారికి మరింత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉన్నప్పటికీ, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి మాత్రం 25 సంవత్సరాల వయస్సు తప్పనిసరిగా ఉండటం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల కోసం పనిచేసే అవకాశం యువతకు మరింత త్వరగా లభించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన తీసుకొస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం దేశంలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 21 సంవత్సరాల వయస్సు నుంచే పోటీ చేసే అవకాశం ఉంది. అయితే శాసనసభ, లోక్‌సభ ఎన్నికలకు మాత్రం 25 సంవత్సరాల నిబంధన అమల్లో ఉంది. ఈ వ్యత్యాసాన్ని తొలగించి అన్ని ప్రజాప్రతినిధి ఎన్నికల్లో ఒకే విధమైన విధానం అమలు చేయాలనే అభిప్రాయాన్ని తెలంగాణ ప్రభుత్వం వ్యక్తం చేస్తోంది.

ఈ ప్రతిపాదన అమలులోకి రావాలంటే భారత రాజ్యాంగంలోని సంబంధిత నిబంధనలతో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయాల్సి ఉంటుంది. అందుకే తెలంగాణ శాసనసభ ఆమోదించే తీర్మానాన్ని కేంద్రానికి పంపి అవసరమైన చట్టసవరణలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

2



## తగ్గుతున్న అమెరికా క్షిపణి నిల్వలు..!

ఇరాన్‌పై సైనిక చర్యల వేగం తగ్గించిన ట్రంప్
పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ నిల్వలపై ఆందోళన.. దౌత్య చర్చలకు ప్రాధాన్యం.. మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితులపై వైట్‌హౌస్ కీలక సమీక్ష



వాషింగ్టన్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తన సైనిక వ్యూహంలో తాత్కాలిక మార్పులు చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాంతీయ పరిస్థితులు, అమెరికా వైమానిక రక్షణ వ్యవస్థకు అవసరమైన పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలపై పెరుగుతున్న ఆందోళనలు, అలాగే దౌత్యపరమైన

2

## విద్యార్థుల విజయాన్ని సీఎం తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు:

**యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలే తగిన తీర్పు ఇస్తారని హెచ్చరిక**



హైదరాబాద్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన సుదీర్ఘ ఆందోళనల ఫలితమేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. విద్యార్థుల పోరాటంతోనే కేంద్రం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని, ఆ విజయాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రయత్నించడం సరికాదని ఆమె విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో కవిత మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రచారంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల పోరాట ఫలితాన్ని తమ ఘనతగా చూపిస్తూ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు.

2

## విద్యార్థుల నిరసనలపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు.. రాజకీయ దుమారం

**ఇతర దేశాల్లో మరింత కఠిన చర్యలు తీసుకునేవారని వ్యాఖ్య.. ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని విపక్షాల డిమాండ్**



హైదరాబాద్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన నిరసనలపై చేవెళ్ల భారతీయ జనతా పార్టీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. భారతదేశంలో పోలీసులు కేవలం లాఠీచార్జ్‌తోనే పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారని, కొన్ని ఇతర దేశాల్లో ఇలాంటి పరిస్థితుల్లో మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశముంటుందని ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

విద్యార్థుల ఉద్యమం పేరుతో కొందరు రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

2

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. దేశ రాజకీయాల్లో కొత్త చర్చ

- విద్యార్థి ఉద్యమాల ప్రభావమా?..ది
- కేంద్ర నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు..
- విద్యా సంస్కరణలపై పెరిగిన ఒత్తిడి



న్యూఢిల్లీ, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరతీసింది. గత కొన్ని వారాలుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన ఆందోళనలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, ప్రశ్నాపత్రాల భద్రత, విద్యా వ్యవస్థలో సంస్కరణలు వంటి అంశాలు జాతీయ స్థాయిలో ప్రధాన చర్చగా మారిన నేపథ్యంలో ఆయన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర రాజకీయ విమర్శలకు దారితీసింది.

దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యార్థి సంఘాలు, యువజన సంస్థలు పరీక్షల నిర్వహణలో లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక పరీక్షల్లో జాప్యం వంటి అంశాలపై నిరసనలు చేపట్టాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్‌తో పాటు పలు నగరాల్లో విద్యార్థులు శాంతియుత ఆందోళనలు నిర్వహించి విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఉద్యమాలు క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించడంతో కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని సమీక్షించింది.

ఈ పరిణామాల మధ్య కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి రాజీనామాను ప్రతిపక్ష పార్టీలు విద్యార్థుల పోరాటానికి లభించిన విజయంగా అభివర్ణించగా, భారతీయ జనతా పార్టీ మాత్రం ఇది ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరికి నిదర్శనమని పేర్కొంది. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వం గౌరవిస్తుందని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

విద్యా సంస్కరణలపై పెరిగిన డిమాండ్
మంత్రి రాజీనామా తర్వాత దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకురావాలన్న డిమాండ్ మరింత బలపడింది. పరీక్షల నిర్వహణలో ఆధునిక సాంకేతిక వ్యవస్థలను వినియోగించడం, ప్రశ్నాపత్రాల భద్రతను కట్టుదిట్టం చేయడం, పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేయడం, తప్పిదాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలను విద్యార్థి సంఘాలు ప్రధానంగా కోరుతున్నాయి.

ఉద్యోగ నియామక పరీక్షలు, ప్రవేశ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని

2




# రాజీనామాల వెనుక నైతికత నాటిదా... నేటిదా!

ప్రజాస్వామ్య వ్యవస్థలో పదవిని వీడటం అనేది కేవలం ఒక రాజకీయ అనివార్యత లేదా కేవలం అధికారాన్ని వదులుకోవడం మాత్రమే కాదు; అది పాలకులు తమ అంతరాత్మను ఆవిష్కరించే నైతిక సమయం. ఇటీవల కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవీ విరమణ మరియు దాని చుట్టూ జరిగిన పరిణామాలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థుల వీధిపోరాటాలు, ప్రతిపక్షాల ఆందోళనలు, రాజకీయ ఒత్తిళ్ల నడుమ వచ్చిన ఈ నిష్క్రమణ ఎంతవరకు నైతికమైనది? ప్రజా నిరసనలకు భయపడి లొంగిపోవడానికీ, ఆత్మసాక్షి పిలుపు మేరకు బాధ్యతాయుతంగా పదవిని త్యజించడానికీ ఉన్న వ్యత్యాసం ఏమిటనేది ఇప్పుడు పత్రికారంగంలోనూ, రాజకీయ విశ్లేషకుల్లోనూ ప్రధానంగా చర్చించాల్సిన అంశం.

ఏదైనా ఒక రాజీనామా స్వచ్ఛందంగా, అంతర్గత పట్టుదలతో మరియు ఆత్మసాక్షి ప్రేరణతో వచ్చినప్పుడు మాత్రమే దానికి ఒక నైతిక విలువ, సమాజంలో ఒక ఉన్నతమైన హోదా లభిస్తాయి. కానీ, సుదీర్ఘ కాలం పాటు సాగిన ఆందోళనల తర్వాత, నలువైపుల నుండి పెరిగిన ఒత్తిళ్లకు తలొగ్గి ఇచ్చే రాజీనామాలు ఆత్మపరిశీలన కంటే విధించబడిన ఒక శిక్షలాగా, ఒక రాజకీయ లొంగుబాటులాగా మాత్రమే కనిపిస్తాయి. ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో జరిగింది కూడా ఇదే. విద్యా వ్యవస్థలో లేదా పరీక్షల నిర్వహణలో లోపాలు తలెత్తిన వెంటనే, నిరసనలు ఉధృతం కాకముందే ఆయన తన అంతరాత్మ చెప్పిన మాట విని నిర్ణయం తీసుకుని ఉంటే, ఆయనకు చరిత్రలో ఒక నైతిక ఉన్నత స్థానం దక్కి ఉండేది. కానీ కాలయాపన చేసి, సుదీర్ఘ రాజకీయ చదరంగంలో ఒక పావుగా మారిన తర్వాత వచ్చిన ఈ నిర్ణయం ఎంతమాత్రమూ ఆత్మశుద్ధితో కూడిన నైతిక త్యాగాల జాబితాలోకి చేరదు.

మన స్వతంత్ర భారత చరిత్రను తిరగేస్తే, రాజీనామాలు కేవలం అధికార మార్పిడికి సాధనాలుగా కాకుండా, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు నిదర్శనాలుగా నిలిచిన అనేక సంఘటనలు కనిపిస్తాయి. 1948 జనవరి 30న జాతిపిత మహాత్మా గాంధీ హత్యకు గురైనప్పుడు, నాటి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ తీవ్ర మనస్తాపానికి గురై ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూకు తన రాజీనామా లేఖను పంపారు. దేశ నాయకుడికి తగిన రక్షణ కల్పించడంలో తన శాఖ విఫలమైందనే భావన, ఆ వెంటనే పత్రికల్లో వచ్చిన



విమర్శలు ఆయన అంతరాత్మను తీవ్రంగా కలచివేశాయి. "ప్రజా డిమాండ్ సమర్థనీయమైనప్పుడు నేను పదవిలో ఉండటం సరికాదు" అని పటేల్ స్పష్టం చేశారు. నెహ్రూ మరియు ఆయన కార్యదర్శి వి. శంకర్ ఆయనను వారించి, ఆ లేఖను ఆపినప్పటికీ, పటేల్ చూపిన ఆ రాజనీతిజ్ఞత రాజీనామాలకు ఒక నైతిక ప్రమాణాన్ని నిర్దేశించింది.

అలాగే, భారతదేశం రిపబ్లిక్‌గా మారిన తొలి రోజుల్లో ఆత్మసాక్షే నడిపించిన అనేక ఉన్నతమైన నిష్క్రమణలను దేశం చూసింది. నాటి ఆర్థిక మంత్రులు జాన్ మథాయ్, సి.డి. దేశ్‌ముఖ్, ఆ తర్వాతి కాలంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ, సి. రాజగోపాలాచారి (రాజాజీ), మరియు బి.ఆర్. అంబేద్కర్ తమ సిద్ధాంతాలకు, ఆత్మగౌరవానికి లేదా విధానపరమైన విభేదాలకు భంగం వాటిల్లినప్పుడు పదవులను నిష్క్రమించడానికి వెనుకాడలేదు.

మరో అద్భుతమైన ఉదాహరణ లాల్ బహదూర్ శాస్త్రి. 1956లో మద్రాస్ రాష్ట్రంలోని అరియలూర్ వద్ద జరిగిన తీవ్ర రైలు ప్రమాదంలో 144 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు, దానికి నైతిక బాధ్యత వహిస్తూ ఆయన తన రైల్వే మంత్రి పదవికి రాజీనామా చేశారు. "నేను నిశ్శబ్దంగా పదవి నుండి వైదొలిగితే ప్రభుత్వానికి, దేశానికి మేలు జరుగుతుంది" అని ఆయన రాసిన లేఖ నాటి ప్రతిపక్షాలను సైతం ఆశ్చర్యపరిచింది. ప్రమాదంతో తన ప్రమేయం లేకపోయినా, వ్యవస్థాగత వైఫల్యానికి నైతిక బాధ్యత వహించడం శాస్త్రి చూపిన మార్గం. 1962లో భారత-చైనా యుద్ధం తర్వాత వి.కె. కృష్ణమీనన్ రాజీనామా విషయంలో కూడా, ఒత్తిళ్లు తీవ్రతరం కాకముందే ఆయన ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ లేఖ పంపడం గమనార్హం.

ఈ చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే నేటి రాజకీయాల్లో ఒక మూలమలుపు కనిపిస్తోంది. ప్రజా ఉద్యమాలు, విద్యార్థి ఆందోళనలు ఒక విధానాన్ని లేదా వ్యవస్థాగత సంస్కరణలను కోరుతూ పోరాడినంత కాలం అది ప్రజాస్వామ్యానికి గొప్ప శక్తిగా పనిచేస్తుంది. కానీ, ఒక నిర్ణీత వ్యక్తిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని, ఆయన్ను దిగిపోయేలా చేయడంపైనే దృష్టి పెడితే, అది ఒక నైతిక విజయం కాజాలదు. అది ఒక సమూహం జరిపిన వేటలా మారిపోతుంది. అందుకే ప్రధాన్ రాజీనామాను సంస్కరణల విజయాందోళనగా చూడలేము. నిరసనల్లో వ్యక్తుల రాజీనామాను కాకుండా, సమస్య పరిష్కారాన్ని ప్రధాన డిమాండ్‌గా పెట్టిన సోనమ్ వాంగ్‌చుక్ వంటి పర్యావరణవేత్తలు, విద్యావేత్తలే నిజమైన ఆశయాన్ని ఎత్తిపట్టారు.

ఒక మంత్రి పదవి నుండి వైదొలిగినంత మాత్రాన విద్యా వ్యవస్థలోని మౌలిక లోపాలు లేదా ప్రశ్నాపత్రాల లీకేజీల సమస్యలు మాయమైపోవు. ఒక వ్యక్తిని పదవి నుండి ఊడగొట్టడమే అంతిమ లక్ష్యం కాకూడదు. విద్యా మరియు పరీక్షల సంస్కరణల కోసం ప్రారంభమైన ఈ ఆకట్టుకునే ఉద్యమం ఇప్పుడు కేవలం నిరసన మోడ్ నుండి బయటపడాలి. చదరంగం లాంటి వ్యూహాత్మక దృష్టితో, వ్యక్తుల నిష్క్రమణ కంటే ఉన్నతమైన వ్యవస్థాగత మార్పులను సాధించడంపై దృష్టి సారించాలి.

మంత్రులు కూడా వీధిపోరాటాల ఒత్తిళ్లకు పూర్తిగా లొంగిపోయే వరకు ఆగకుండా, ప్రజాభిప్రాయాన్ని ముందుగానే గౌరవిస్తూ తమ ఆత్మసాక్షికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే నాయకత్వానికి, పాలనకు సమాజంలో నైతిక గౌరవం దక్కుతుంది. నిరసనల హోరు తగ్గిన తర్వాత అసలు ఆశయాన్ని, విద్యా రంగంలో రావాల్సిన సమగ్ర సంస్కరణల అవసరాన్ని పునరుద్ధరించడమే నేటి వ్యవస్థల ముందున్న అత్యంత కీలకమైన సవాలు.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# విద్యార్థుల విజయాన్ని సీఎం తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు:

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీల అమలులో స్పష్టమైన పురోగతి కనిపించలేదని విమర్శించారు.

యువత, విద్యార్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే ఆందోళనతోనే కాంగ్రెస్ నాయకులు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కవిత వ్యాఖ్యానించారు. ఇప్పుడు 21 ఏళ్లకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని చెప్పడం కంటే, ముందుగా ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి భారీ నిధులు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వాటి అమలు జరగలేదని ఆమె ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వానికి అసలైన పరీక్ష అని పేర్కొన్నారు.

తెలంగాణ యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలు, యువత తగిన సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా తమ తీర్పు ఇస్తారని ఆమె వ్యాఖ్యానించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. దేశ రాజకీయాల్లో కొత్త చర్చ

విద్యావేత్తలు కూడా అభిప్రాయపడుతున్నారు. యువతలో విద్యా వ్యవస్థపై విశ్వాసం పెంచేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు నిపుణులు సూచిస్తున్నారు.

రాజకీయంగా వేడెక్కిన వాతావరణం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. ప్రతిపక్షాలు దీనిని కేంద్ర ప్రభుత్వ వైఫల్యంగా అభివర్ణిస్తూ విద్యా రంగంలో జరిగిన పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు అధికార పార్టీ మాత్రం విద్యార్థుల ఆందోళనలను గౌరవిస్తూ బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకుంటున్నామని చెబుతోంది.కొన్ని రాష్ట్రాల్లో విద్యార్థి సంఘాలు తమ ఆందోళనలను కొనసాగించనున్నట్లు ప్రకటించగా, మరికొన్ని చోట్ల కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తదుపరి సంస్కరణల కోసం వేచి చూస్తామని వెల్లడించాయి. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఇప్పుడు కేవలం వ్యక్తుల మార్పు కాకుండా వ్యవస్థలో శాశ్వత సంస్కరణలు కోరుతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యువత అంచనాలు.. ప్రభుత్వ ముందున్న సవాళ్లు

ప్రస్తుతం లక్షలాది మంది యువత ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, నియామక ప్రక్రియలపై ఆశలు పెట్టుకుని ఉన్నారు. అలాంటి సమయంలో పరీక్షలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన సవాలుగా మారింది. పారదర్శకత, జవాబుదారీతనం, సమయానికి పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదల వంటి అంశాల్లో స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యా రంగంలో తీసుకునే నిర్ణయాలు దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని, అందువల్ల రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం

# విద్యార్థుల నిరసనలపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు.. రాజకీయ దుమారం

దేశంలో నెలకొన్న పరిస్థితులను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఢిల్లీలో కొనసాగుతున్న నిరసనల్లో కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతోనే పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని, వారి చర్యలు చట్టబద్ధమైనవేనని ఆయన సమర్థించారు.

అంతేకాకుండా, నిరసనల వెనుక కొన్ని శక్తులు పనిచేస్తున్నాయనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. శాంతియుత నిరసన పేరుతో హింసకు పాల్పడితే ప్రభుత్వం, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించలేరని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతేనని ఆయన అన్నారు.

విపక్షాల తీవ్ర అభ్యంతరం

ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నాయకులతో పాటు పలు విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, అలాంటి ఉద్యమాలను తక్కువ చేసి మాట్లాడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించాయి. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వారిపై విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నాయి.

విద్యార్థుల ఆందోళనలను రాజకీయ కోణంలో చూడకుండా, వారి సమస్యలను వినిపించుకుని పరిష్కార మార్గాలు అన్వేషించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. విద్య, ఉద్యోగాలు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అంశాలపై యువత ఆందోళన వ్యక్తం చేస్తుంటే వారి భావాలను గౌరవించాలని సూచించాయి.

మాటల యుద్ధం కొనసాగుతోంది

ఒకవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల ఉద్యమానికి మద్దతు తెలుపుతూ వారితో సంఘీభావం ప్రకటించగా, మరోవైపు భారతీయ జనతా పార్టీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత వేడిని పెంచాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారం రాష్ట్రంతో పాటు జాతీయ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది.

ఎంపీ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని విద్యార్థులకు వివరణ ఇవ్వాలని విపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు తన వ్యాఖ్యలపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి నుంచి మరింత స్పష్టత వస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.



## 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ పోటీ..! కేంద్రానికి తీర్మానం పంపనున్న తెలంగాణ

యువత రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణయం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. విద్య, ఉపాధి, సామాజిక సేవా రంగాల్లో రాణిస్తున్న యువతకు శాసనసభలు, పార్లమెంట్‌లో కూడా అవకాశం కల్పించడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రజాప్రతినిధులకు అనుభవం కూడా అవసరమనే వాదనను కొందరు ముందుకు తెస్తున్నారు.

ఆగస్టు తొలి వారంలో జరగనున్న ప్రత్యేక సమావేశాల్లో ఈ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. కేంద్రం దీనిపై సానుకూలంగా స్పందిస్తే దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థలో కీలక మార్పులకు నాంది పలికే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశ రాజకీయాల్లో ఎన్నికల సంస్కరణలపై కొత్త చర్చకు తెరలేపింది. ప్రస్తుతం ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.

# తగ్గుతున్న అమెరికా క్షిపణి నిల్వలు..!

పరిష్కారానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఇరాన్‌పై చేపట్టాలని భావించిన మరిన్ని సైనిక చర్యలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. ఈ అంశంపై వైట్‌హౌస్‌లో సీనియర్ సైనికాధికారులు, జాతీయ భద్రతా సలహాదారులు, కేబినెట్ సభ్యులతో ఉన్నతస్థాయి సమావేశం జరిగినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది.

అమెరికా సెంట్రల్ కమాండ్ ఆధ్వర్యంలో గల్ఫ్ ప్రాంతంలో మోహరించిన బలగాల రక్షణ కోసం వినియోగిస్తున్న పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు సంబంధించిన ఇంటర్‌సెప్టర్ క్షిపణుల వినియోగం ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగినట్లు సమాచారం. ఇరాన్ మద్దతు ఉన్న మిలీషియా సంస్థలు, హూతీ తిరుగుబాటుదారులు తరచూ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు ప్రయత్నిస్తుండటంతో వాటిని అడ్డుకునేందుకు అమెరికా అధిక సంఖ్యలో ఇంటర్‌సెప్టర్లను ఉపయోగిస్తున్నట్లు రక్షణ వర్గాలు చెబుతున్నాయి. దీంతో అందుబాటులో ఉన్న నిల్వలపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

సైనిక వర్గాల అంచనాల ప్రకారం యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చితే అమెరికా స్థావరాల రక్షణకు అవసరమైన క్షిపణుల వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మధ్యప్రాచ్యంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు, నౌకాదళ బలగాలు, మిత్రదేశాల రక్షణ సామర్థ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు ప్రభుత్వానికి వివరించినట్లు వార్తలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించిన ట్రంప్ ప్రభుత్వం వెంటనే యుద్ధాన్ని విస్తరించకుండా అప్రమత్త ధోరణి అవలంబించినట్లు తెలుస్తోంది.

ఖరీదైన రక్షణ వ్యవస్థ.. చౌకైన డ్రోన్ల సవాల్

ప్రస్తుతం అమెరికా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి యుద్ధ వ్యయం. ఇరాన్ లేదా ఇరాన్ మద్దతు ఉన్న బలగాలు ఉపయోగిస్తున్న కామికాజే డ్రోన్ల తయారీ వ్యయం చాలా తక్కువగా ఉంటుందని రక్షణ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే వాటిని అడ్డుకునేందుకు వినియోగించే పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల ఒక్కోటి ధర సుమారు 1.5 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. తక్కువ ఖర్చుతో తయారయ్యే డ్రోన్లను కూల్చేందుకు అత్యంత ఖరీదైన క్షిపణులను వినియోగించాల్సి రావడం వల్ల అమెరికా రక్షణ వ్యయంతో పాటు ఆయుధ నిల్వలపై కూడా ఒత్తిడి పెరుగుతోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి.

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తత

ఇరాన్, దానికి మద్దతుగా ఉన్న సంస్థలు గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాలు, మిత్రదేశాల ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకునే అవకాశాలపై అమెరికా నిఘా సంస్థలు అప్రమత్తంగా ఉన్నాయి. ఎర్ర సముద్రం, గల్ఫ్ ప్రాంతంలో నౌకాయాన భద్రత, చమురు సరఫరా మార్గాల రక్షణ కూడా ప్రస్తుతం అమెరికాకు ప్రధాన సవాలుగా మారింది. ఈ ప్రాంతంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే ప్రపంచ ఇంధన ధరలు, అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దౌత్య మార్గానికే ప్రాధాన్యం:వైట్‌హౌస్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో సైనిక చర్యలతో పాటు దౌత్య ప్రయత్నాలను కూడా సమాంతరంగా కొనసాగించాలని అమెరికా భావిస్తోంది. ప్రాంతీయ మిత్రదేశాల సహకారంతో ఉద్రిక్తతలను తగ్గించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. యుద్ధం మరింత విస్తరించకుండా అన్ని మార్గాలను ఉపయోగించాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.అయితే అమెరికా తన సైనిక స్థావరాలు, సిబ్బంది లేదా మిత్రదేశాలపై ఎలాంటి దాడి జరిగినా తగిన స్థాయిలో ప్రతిస్పందిస్తామని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది. దౌత్యానికి అవకాశం ఇస్తూనే జాతీయ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదనే సంకేతాలను కూడా వైట్‌హౌస్ పంపుతోంది.

ప్రపంచ దృష్టి మధ్యప్రాచ్యంపైనే

ఇరాన్--అమెరికా ఉద్రిక్తతలు మరోసారి ప్రపంచ రాజకీయాల్లో కీలక చర్చగా మారాయి. ఈ పరిణామాలు ముడిచమురు ధరలు, అంతర్జాతీయ మార్కెట్లు, భద్రతా పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశముండటంతో అనేక దేశాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి. ప్రస్తుతం సైనిక చర్యలు, దౌత్య ప్రయత్నాలు రెండూ సమాంతరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో అమెరికా తీసుకునే నిర్ణయాలు అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## పెరిగిన ధరలు.. మారని మెస్ ఛార్జీలు!
## కడుపు నింపే చేతులకు అప్పుల తిప్పలు.. ఆకలి తీర్చే పథకానికి ధరల సెగ!

నిర్మల్ (తెలంగాణ వెన్నెల వాక్కు)
నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరుగుతున్న పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ రోజురోజుకూ ఏజెన్సీలకు మోయలేని ఆర్థిక భారంగా మారుతోంది. రోజురోజుకూ నిమిషానికో రీతిగా పెరుగుతున్న నిత్యావసర సరుకులు, వంటగ్యాస్, కూరగాయలు మరియు కోడిగుడ్ల ధరలతో ప్రభుత్వం చెల్లించే మెస్ బిల్లులకు ఏమాత్రం పొంతన లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. జిల్లాలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కడుపు నింపేందుకు వంట ఏజెన్సీ నిర్వాహకులు, కుక్ కమ్ హెల్పర్లు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ద్రవ్యోల్బణం పెరిగిపోవడంతో బదులలో ప్రతీరోజూ వేడివేడి భోజనాన్ని అందించడం వారికి కత్తిమీద సాములా తయారైంది.

?నిర్మల్ జిల్లా పరిధిలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ ద్వారా విస్తృతమైన పాఠశాల వ్యవస్థ నడుస్తోంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 599 ప్రాథమిక పాఠశాలలు, 207 ఉన్నత ప్రాథమిక పాఠశాలలు, 210 ఉన్నత పాఠశాలలతో పాటు 1 మోడల్ పాఠశాల మరియు 18 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (ఖ+దీఎ) పనిచేస్తున్నాయి. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ తదితర అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో కలిపి మొత్తం 1,19,446 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు



ప్రతీరోజూ ఉచితంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ పథకంలో పోషకాహారాన్ని అందించడమే ప్రాథమిక లక్ష్యంగా పెట్టుకున్నారు.

అయితే అంతర్జాతీయ పరిణామాలు, పెట్రోలు మరియు డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఛార్జీలు పెరిగి నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల మార్కెట్లలో కూరగాయల దిగుబడి తగ్గి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ముఖ్యంగా పాఠశాలల్లో వారానికి మూడు రోజులు వడ్డించాల్సిన కోడిగుడ్డు ధర బహిరంగ మార్కెట్లో ఎనిమిది నుంచి తొమ్మిది రూపాయల వరకు విక్రయిస్తుండగా, ప్రభుత్వం మాత్రం కేవలం ఆరు రూపాయలు మాత్రమే చెల్లిస్తుండటం గమనార్హం. దీనివల్ల ప్రతీ కోడిగుడ్డుపైనా రెండు రూపాయల అదనపు భారాన్ని ఏజెన్సీలే సొంతంగా భరించాల్సి వస్తోంది. పెద్ద పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులకు కోడిగుడ్లను అందించడానికి ఏజెన్సీల నిర్వాహకులు వేలాది రూపాయలు అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రతివారం పెరిగే మార్కెట్ ధరలకు అనుగుణంగా బడ్జెట్ సర్దుబాటు చేయడం ఏజెన్సీలకు అసాధ్యంగా మారుతోంది.

?ప్రభుత్వం ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల విద్యార్థికి రోజుకు ఆరు రూపాయల డెబ్భైఎనిమిది పైసలు, ప్రాథమికోన్నత విద్యార్థికి పది రూపాయల పదిహేడు పైసలు మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పదమూడు రూపాయల పదిహేడు పైసలు చొప్పున మాత్రమే మెస్ ఛార్జీలు చెల్లిస్తోంది. ఈ కొద్దిపాటి సొమ్ముతో వంట గ్యాస్ సిలిండర్లతో పాటు నాణ్యమైన పప్పు, నూనె, కూరగాయలు కొనుగోలు చేసి మెనూ ప్రకారం వంటలు చేయడం సాధ్యం కావడం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ప్రతీ నెలా రావలసిన వంట బిల్లులు, గుడ్ల నిధులు నెలల తరబడి పెండింగ్‌లో పడుతుండటంతో కిరాణా వ్యాపారులకు బాకీలు తీర్చలేక, వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి వంట సామాగ్రి కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్యాస్ సిలిండర్ రీఫిల్ చేయాలన్నా కనీసం డబ్బులు చేతిలో లేక కట్టెల పొయ్యిలపై వంటలు చేద్దామన్నా వర్షాకాలంలో అది కూడా సాధ్యపడని పరిస్థితి నెలకొంది.

?నిర్మల్ మరియు భైంసా డివిజన్ల పరిధిలోని పంతొమ్మిది మండలాల్లోనూ ఇదే తీవ్రమైన పరిస్థితి నెలకొంది. నిర్మల్ అర్బన్, రూరల్, దిలావర్‌పూర్, సోన్, లక్ష్మణ్‌చాందా, మామడ, సారంగాపూర్, నర్సాపూర్, ఖానాపూర్, కడెం, పెంబి, దస్తూరాబాద్, భైంసా, బాసర, కుభీర్, కుంటాల, ముధోల్, లోకేశ్వరం, తానూర్ మండలాల్లో పనిచేస్తున్న వంట కార్మికులు ప్రభుత్వం నుంచి రావాల్సిన పారితోషికం, మెస్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రభుత్వం తక్షణమే భోజన ఛార్జీలను సవరించాలని, కోడిగుడ్డు పరిమితి ధరను మార్కెట్ రేటు ప్రకారం పెంచాలని ఏజెన్సీ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో కోడిగుడ్లు, వంటగ్యాస్ మరియు నిత్యావసర సరుకులను ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలని జిల్లా మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులు కోరుతున్నారు. సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు త్వరగా చర్యలు తీసుకోకపోతే మున్ముందు ఈ పథకం నిర్వహణ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి శిక్షణకు జంగం రాధిక ఎంపిక



దిలావర్‌పూర్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
దిలావర్‌పూర్ మండలం సముందర్‌పల్లి గ్రామ సర్పంచ్ జంగం రాధిక రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రతిష్ఠాత్మక రాష్ట్ర స్థాయి సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఎంపికయ్యారు. గ్రామాభివృద్ధిలో ఆమె చూపుతున్న సమర్థత, పారిశుధ్య నిర్వహణకు గుర్తింపుగా ఈ అవకాశం లభించినట్లు గ్రామస్తులు తెలిపారు.

జూలై 27 నుండి 29 వరకు హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్డి ఇన్‌స్టిట్యూట్‌లో జరగబోయే ఈ శిక్షణలో గ్రామపాలన, అభివృద్ధి ప్రణాళికలు, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రాధిక ఎంపికపై సముందర్‌పల్లి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గెజిటెడ్ అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షుడిగా రఘునాథ్




నిర్మల్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం (టిజిసిజిటిఎ) నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డాక్టర్ కె. రఘునాథ్, కార్యదర్శిగా నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కట్ట రమేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డాక్టర్ జె. భీమరావు వ్యవహరించారు.

నూతన కార్యవర్గాన్ని నిర్మల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, టిజివోస్ ప్రెసిడెంట్ పి.జి. రెడ్డి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య సాగర్, రవి కుమార్, సుభాష్, అర్చన, శంకర్, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లోలంలో ఘనంగా గంగనీల పండుగ వేడుకలు

దిలావర్‌పూర్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామంలో ఆది వారం తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరిం చుకుని ఆనవా యితీ ప్రకారం గంగనీల పండుగను ఘనంగా నిర్వ హించారు. సర్పంచ్ సూరా శ్రీలత, విడిసి ఆధ్వర్యంలో గ్రామదేవతలకు గంగజ లాలతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపారు.




మహిళలు మంగళహారతులు, నైవేద్యాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని ఈ పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యం, విడిసి అధ్యక్షుడు సాయన్న, నర్సయ్య, భీమేష్ పాల్గొన్నారు.

## బాసర జ్ఞాన సరస్వతిని దర్శించుకున్న లేబర్ కమిషనర్

బాసర, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ ప్రమీల సత్పతి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ బాలా లయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంత కుముందు ఆలయ అధికారులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



దర్శన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీం-ర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ అంజనీ దేవి, ఏఈఓ గంగ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా లేబర్ డిప్యూటీ కమిషనర్ శ్రావణి పాల్గొన్నారు.




### - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు వినతిపత్రం అందజేసిన విశ్రాంత ఉద్యోగులు
### - శాసనసభలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ

ముధోల్/భైంసా, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ఆర్టీసీలో ఏళ్ల తరబడి సేవలుందించి రిటైరైన తమకు రావాల్సిన పిఆర్సి బకాయిలు, ఇతర అలవెన్సులను ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే చెల్లించేలా చూసేందుకు అసెంబ్లీలో గళం విప్పాలని కోరుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా సంఘం ప్రతినిధులు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. రిటైర్డ్ ఉద్యోగి దంపతులకు ఉచితంగా లగ్జరీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.



**అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం:**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను అసెంబ్లీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగ సంఘం జిల్లా ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముధోల్ లో పకడ్బందీగా బిఎల్ఏ సమావేశం

ముధోల్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ముధోల్ మండల కేంద్రంలో ఆదివారం బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఏ) ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఓటర్ల జాబితా పరి శీలన, కొత్త ఓటర్ల నమో దు, బూత్ స్థాయి కార్యా



చరణ మరియు పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి బూత్ ఏజెంట్ పారదర్శకంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి, అష్టా సర్పంచ్ రావుల శ్రీనివాస్, రైతు నాయకుడు ప్రేమ్‌నాథ్ రెడ్డి, ఎన్ఎస్ యు ఐ నేత శశి కుమార్ పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం జిల్లా ఇన్-ఛార్జి సాయినాథ్ కు సన్మానం

ముధోల్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం నిర్మల్ జిల్లా సోషల్ మీడియా ఇన్-ఛార్జిగా ఎంపికైన చించాల గ్రామ ఉపసర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ ను ఆదివారం ముధోల్ లో మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.

సోషల్ మీడియా వేదికగా ఉపసర్పంచుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఫోరం మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి కోరారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి భూమన్న, సలహాదారులు భోజన్న, ఈరన్న, గజానంద్ రాథోడ్, దేవదాసు పాల్గొన్నారు.



# జవుల (బి) గ్రామంలో రూ. 20 లక్షల డ్రైన్ పనులకు అడ్డంకులు!

- అక్రమ నిర్మాణంతో నిలిచిపోయిన సిసి డ్రైన్ పనులు.. కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి
- గ్రామ ప్రగతికి ఆటంకం కలిగిస్తున్న నిర్మాణాలను తొలగించాలని గ్రామస్తుల డిమాండ్

తానూర్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తానూర్ మండల పరిధిలోని జవుల (బి) గ్రామంలో ప్రభుత్వం రూ. 20 లక్షల వ్యయంతో చేపడుతున్న గ్రామాభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. గ్రామంలో మురుగునీటి సమస్య నివారణ కొరకు అధికారులు సిసి డ్రైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా, వీధి ఆక్రమణలో చేపట్టిన ఒక అక్రమ నిర్మాణం కారణంగా పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు, స్థానిక వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు.



కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలి:
గ్రామప్రజల ఆరోగ్య భద్రత, పారిశుధ్య మెరుగుదల కొరకు నిర్మిస్తున్న మురుగు కాలువ పనులను కొందరు అడ్డుకోవడం సరికాదన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించి డ్రైన్ పనులు సజావుగా సాగేలా చూడాలన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా నేరుగా జోక్యం చేసుకుని అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సహకార సూత్రాలను, చట్టాలను పాటిస్తేనే సంఘాల అభివృద్ధి

- ఐకమత్యం, క్రమశిక్షణ ద్వారానే సభ్యులు ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకుంటారు
- యువతకు శిక్షణనిచ్చి సహకార రంగంలో భాగస్వాములను చేయాలి:

ఆదిలాబాద్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
చట్టబద్ధమైన సహకార సూత్రాలను, సహకార సంఘ నిబంధనలను (బైలా) కచ్చితంగా పాటిస్తేనే సహకార సంఘాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని ఆదిలాబాద్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఇప్ప ముత్యం రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన సహకార సంఘాల ప్రత్యేక అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒక వ్యక్తిగా చేయలేని అనేక క్లిష్టమైన పనులను ఐకమత్యంతో కలిసికట్టుగా విజయం సాధించవచ్చని సూచించారు. అనాది నుండి భారతదేశ ప్రాచీన సంస్కృతిలోనే సహకారం సమ్మేళనమై ఉందని, సహకార రంగం బలోపేతం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తుందన్నారు.



**యువతకు శిక్షణ -- ఉపాధి కల్పన:**
సహకార సంఘాలలో సభ్యుల ఐక్యత ద్వారా సభ్యులందరూ ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ముత్యం రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం సదస్సులో ముఖ్య వక్తగా హాజరైన యాదాద్రి కోఆపరే టివ్ సొసైటీ సీఈఓ గొలన ఎకొండ రాంబాబు మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా అనేక రకాల వ్యాపారాలు నిర్వహించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా పెద్ద ఎత్తున యువతను సహకార సంఘాలలో భాగస్వాములను చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. తద్వారా వారు సమాజంలో సొంత కాళ్లపై నిలదొక్కుకుంటారన్నారు. కార్యక్రమంలో వివిధ సహకార సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పోరాటానికి తలొగ్గి కేంద్ర మంత్రి రాజీనామా: తుడుందెబ్బ

ఆదిలాబాద్/నిర్మల్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ముమ్మాటికీ విద్యార్థుల ఐక్య పోరాట విజయమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి 'తుడుందెబ్బ' రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. ఆదివారం ఆయన ఒక



ప్రకటన విడుదల చేశారు. తక్షణమే ఎన్టీఏ ఏజెన్సీని రద్దు చేసి, లీకేజీలకు కారణమైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# చించాల ఉపసర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ కు ఘన సన్మానం

ముధోల్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నిర్మల్ జిల్లా ఉపసర్పంచుల ఫోరం సోషల్ మీడియా ఇన్-ఛార్జిగా ఎంపికైన చించాల గ్రామ ఉపసర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ ను ఆదివారం చించాల గ్రామంలో సర్పంచ్ సర్వేష్ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. సోషల్ మీడియా వేదికగా ఉపసర్పంచులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కానోళ్ల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముందుకు సాగాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.
దేశవ్యాప్తంగా ఆసక్తి
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత కేంద్ర ప్రభుత్వం చేపట్టే తదుపరి చర్యలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. కొత్త విద్యాశాఖ మంత్రి నియామకం, పరీక్షల నిర్వహణలో తీసుకురానున్న మార్పులు, విద్యార్థి సంఘాలతో చర్చలు వంటి అంశాలపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో దేశ రాజకీయాలతో పాటు విద్యా రంగంలో కూడా కీలక మార్పులకు దారితీసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# పేపర్ లీకేజీలపై సీపీఐ(ఎం) నిరసన ప్రకటన

నిర్మల్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
పేపర్ లీకేజీలపై జవాబుదారీతనం కోసం పోరాడిన దేశ విద్యార్థులకు సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. లాఠీఛార్జ్ లను ఎదుర్కొని విద్యార్థులు సాధించిన విజయం ప్రజాస్వామ్యానికి శుభసూచకమని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్ కుమార్ ఆదివారం తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా సరిపోదని, పేపర్ లీకేజీలకు నిలయంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని వెంటనే రద్దు చేయాలని, పరీక్షల బాధ్యతను రాష్ట్రాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు.



# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు రూ. 2,278 కోట్ల నిధులు

నిర్మల్/సారంగాపూర్, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్) నిర్మాణం కొరకు అవసరమైన భూసేకరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ?2,278.14 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని



నిధులు విడుదల చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.
విమానాశ్రయ నిర్మాణం వల్ల ఉమ్మడి జిల్లా పరిధిలో పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

# గాంధారి ఖిల్లా మైసమ్మ ఆషాఢ బోనాలకు పోటెత్తిన భక్తులు

మంచిర్యాల/మందమర్రి, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్ట పరిధిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ ఆషాఢ మాసం బోనాల జాతర వేడుకలు ఆదివారం ఆదివాసీ నాయకపోడు



సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. మంచిర్యాల సహా పొరుగు జిల్లాల నుండి 20 వేల మందికి పైగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.
క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి, కౌన్సిలర్లు డప్పు వాయిద్యాల నడుమ బోనాలతో వచ్చి నైవేద్యాలు సమర్పించారు. నాయకపోడు సంఘం నాయకులు తత్ర భీంరావు, పెద్ది భార్గవ్ మాట్లాడుతూ గాంధారి ఖిల్లాను టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జగద్గురు మాధవానంద స్వామి

బాసర, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని ఆదివారం తోగుట, బసవకళ్యాణం పీఠాధిపతి జగద్గురు మాధవానంద స్వామి దర్శించుకున్నారు.
ఆలయానికి విచ్చేసిన స్వామివారికి ఆలయ ఈఓ అంజనీ దేవి, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. బాలాలయంలో స్వామివారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



దర్శన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. లోక కళ్యాణార్థం అమ్మవారిని ప్రార్థించినట్లు స్వామివారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, పీఠాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా యంచ విఠలేశ్వర ఆలయ సందర్శన

బాసర, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గుట్టపై వెలసిన ప్రసిద్ధ విఠలేశ్వర స్వామి ఆలయానికి బాసర ప్రాంత భక్తులు ఆదివారం పోటెత్తారు. భక్తులు



'ముత్యాల విఠలా' నామస్మరణతో పర్వతాన్ని అధిరోహించి విఠలేశ్వరుడు, రుక్మిణీ దేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు.
గుట్టపై నుండి గోదావరి నది అందాలను వీక్షించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఓని మాజీ సర్పంచ్ సురేష్, సీనియర్ జర్నలిస్టులు అబ్బువర్ గౌతమ్, నాగేష్, సిద్ధార్థ్ తదితరులు ఉన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయండి: సీఐటీయూ

భైంసా, జూలై 26 (తెలంగాణ వెన్నెల వాక్కు):
భైంసా మున్సిపల్ కార్మికులకు 2011 నుండి నిలిచిపోయిన పీఎఫ్ సొమ్మును వెంటనే ఖాతాల్లో జమ చేయాలని, కనీస వేతనం 26 వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మన సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. హక్కుల సాధన కొరకు ఆగస్టు 10న నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కదం బాబు, శివరాం పాల్గొన్నారు.

OWNED AND EDITED BY VENKAGARI BHUMIAIAH, H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILWALPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, PUBLISHED BY YOGESH KUMAR D, H. NO. 3-167, DILAWARPUR VILLAGE & MANDAL, NIRMAL, TELANGANA-504306, PRINTER MOHAMMAD ABDUL RAHEMAN PRINTED AT MMI PRINTING PRESS 1-227/A, HIGHWAY ROAD, KONDAPALLE REBBANA, KONARAM BHEEM, ASIFABAD, MANCHERIAL, TELANGANA-504292, PUBLISHED AT H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILAWARPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, EDITOR: BDT VENKAGARI BHUMIAIAH, PRGI REGISTRATION NUMBER TG-TEL/25/A0871, CELL: 9848568953, MAIL ID: telanganavennelawakku@gmail.com